జెనెటిక్ ఇంజనీరింగ్

1. ఓ జీవికి చెందిన DNAను మరో జీవ వ్యవస్థలోకి ప్రవేశపెట్టడం ద్వారా ఆ వ్యవస్థకు కొత్త సామర్థ్యాలను ఆపాదించే ప్రక్రియ?

జ. జెనెటిక్ ఇంజనీరింగ్

2. ఏ టెక్నాలజీ ద్వారా జీవ రాశుల్లోని జన్యువులను విడదీసి, కొన్ని వాహకాల ద్వారా వేరే జీవిలోకి ప్రవేశపెట్టొచ్చు?

జ. రీకాంబినెంట్ DNA టెక్నాలజీ

3. జెనెటిక్ ఇంజనీరింగ్‌లో ఏ టెక్నాలజీ ద్వారా సహజంగా వీలుకాని జన్యు పునసంయోజనాలను ప్రవేశపెట్టొచ్చు?

జ. రీకాంబినెంట్ టెక్నాలజీ

4. రీకాంబినెంట్ టెక్నాలజీ ద్వారా బాక్టీరియా కణం లేదా అతిధేయి కణంలో ఓ జన్యువు అసలైన నకళ్లను అసంఖ్యాకంగా ఉత్పత్తి చేయడాన్నేమంటారు?

జ. జన్యు క్లోనింగ్

5. క్లోనింగ్ వాహకాలుగా ఎక్కువగా ఉపయోగించేవి?

జ. ప్లాస్మిడులు

6. ప్రతి కణంలో ఒకటి లేదా ఎక్కువ ప్లాస్మిడులు ఉంటే ఏమంటారు?

జ. మల్టీకాపీ ప్లాస్మిడులు

7. ప్రతి వేయి నత్రజని క్షారాల జతలను ఏమంటారు?

జ. 1 కిలోబేస్ జతలు

8. ప్లాస్మిడ్‌ల పరిమాణం?

జ. 1×10^6 డాల్టన్స్ నుంచి 200×10^6 డాల్టన్‌లు

9. ఓ జీవిలో ఉండే ప్లాస్మిడ్‌ల సంఖ్య?

జ. కాపీ సంఖ్య

10. జీవిలో 1-2 ప్లాస్మిడ్‌లు ఉంటే వాటినేమంటారు?

జ. తక్కువ కాపీ సంఖ్య

11. 20 లేదా అంతకంటే ఎక్కువ ప్లాస్మిడ్‌లు ఉంటే వాటినేమంటారు?

జ. అధిక కాపీ సంఖ్య

12. ఎక్కువ అణుభారం కలిగి ఉండి, తక్కువ కాపీ సంఖ్యలో ఉండే ప్లాస్మిడ్‌లను ఏమంటారు?

జ. సంయోగం చెందే ప్లాస్మిడ్‌లు

13. ఎక్కువ సంఖ్యలో ఉండి, తక్కువ అణుభారం కలిగిన ప్లాస్మిడ్‌లను ఏమంటారు?

జ. సంయోగం చెందని ప్లాస్మిడ్‌లు

14. కాపీ సంఖ్య ఎక్కువగా ఉండి స్వయం ప్రతికృతి చెందే వాటిని ఏమంటారు?

జ. రిలాక్స్‌డ్

15. కాపీ సంఖ్య తక్కువగా ఉండి క్రోమోసోముతో పాటు విభజనచెందే వాటిని ఏమంటారు?

జ. స్ట్రింజెంట్ ప్లాస్మిడ్‌లు

16. సంయోగంలో పాల్గొనే tra-జన్యువులను కలిగి ఉన్న ప్లాస్మిడ్‌లను ఏమంటారు?

జ. F లేదా ఫెర్టిలిటీ ప్లాస్మిడ్‌లు

17. సూక్ష్మజీవ నాశకాలకు నిరోధకత చూపించే జన్యువులను కలిగి ఉన్న ప్లాస్మిడ్‌లను ఏమంటారు?

జ. R-ప్లాస్మిడ్‌లు

18. కొలిసిన్ అనే విషపదార్థాన్ని ఉత్పత్తి చేసే ప్లాస్మిడ్‌లను ఏమంటారు?

జ. కాల్ ప్లాస్మిడ్‌లు

19. వాతావరణ పారిశ్రామిక కాలుష్య పదార్థాలను విచ్ఛిన్నం చేసే ప్లాస్మిడ్‌లను ఏమంటారు?

జ. విచ్ఛేదన ప్లాస్మిడ్‌లు

20. వ్యాధిని కలుగజేసే ప్లాస్మిడ్‌లను ఏమంటారు?

జ. విరులెంట్ ప్లాస్మిడ్‌లు

21. లాంబ్డా ప్లాస్మిడ్‌లోని అతుక్కునే స్థలాలను cos ప్లాస్మిడ్‌లతో కలిపితే తయారయ్యే జన్యు వాహకాన్ని ఏమంటారు?

జ. కాస్మిడ్

22. రివర్స్‌ట్రాన్స్‌క్రిప్టేజ్ అనే ఎంజైము ద్వారా వార్తాహర RNA నుంచి సంశ్లేషితమైన DNAను ఏమంటారు?

జ. సంపూరక DNA

23. నేరస్తులను గుర్తించి, DNA ఫింగర్ ప్రింటింగ్ ద్వారా నేరనిర్ధారణ చేయడానికి ఏ DNAలను ఉపయోగిస్తారు?

జ. c-DNA (సంపూరక DNA లేదా complementary DNA)

24. జెనెటిక్ ఇంజనీరింగ్ పద్ధతుల ద్వారా సృష్టించిన మొక్కలను ఏమంటారు?

జ. జన్యుపరివర్తిత మొక్కలు

25. సూక్ష్మజీవుల నుంచి ఉత్పత్తి చేసే ప్రొటీన్‌లను ఏమంటారు?

జ. ఏకకణ ప్రొటీన్‌లు

26. విటమిన్లకు, ముఖ్యంగా బి విటమిన్లకు ముఖ్య ఆధారమైన ప్రొటీన్లు?

జ. ఏకకణ ప్రొటీన్లు

27. జన్యుమార్పిడి పంటలపై పరిశోధనలు, క్షేత్రపరిశీలనలు జరిపేందుకు సన్నద్ధంగా ఉన్న సంస్థల దరఖాస్తులను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన కమిటీ?

జ. జెనెటిక్ ఇంజనీరింగ్ అడ్వయిజరీ కమిటీ(GEAC)